జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం । 29 । ఆగస్టు । 2025 । పేజీలు: 12



## ప్రైమ్ వాలీబాల్ లీగ్‌కు ప్రభుత్వ మద్దతు

సీజన్-4 బ్రోచర్ ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

2

### తెలంగాణ ప్రభుత్వం
# క్రీడాకారులకు పెద్దపీట

ప్రపంచ స్థాయిలో చికిత తనిపర్తి తెలంగాణ సత్తా చాటింది

రాష్ట్ర క్రీడ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

శంషాబాద్ విమానాశ్రయంలో ప్రపంచ అర్చరి యూత్ చాంపియన్షిప్ లో బంగారు పతకం సాధించిన చికిత తనిపర్తికి ఘన స్వాగతం

బొకే ఇచ్చి స్వాగతం పలికిన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి



**రాజేంద్రనగర్, ఆగష్టు 28 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం క్రీడా కారులకు పెద్దపీట వేసిందని తెలంగాణ రాష్ట్ర క్రీడ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. కెనడాలోని విన్నీపెగ్ లో జరిగిన ప్రపంచ ఆర్చరి యూత్ ఛాంపి యన్షిప్ అండర్ 21 మహిళల విభాగం లో బంగారు పతకం ..మిగతా 2లో



### పర్యాటక-ఆతిథ్య రంగంలో కొత్త ధోరణులపై
# దృష్టి పెట్టాలి

మంత్రి జూపల్లి కృష్ణారావు

అంతర్జాతీయ విద్యార్థులు, పర్యాటకుల్ని ఆకర్షించే చర్యలు చేపట్టాలి

నిథమ్‌ను అగ్రగామి సంస్థగా నిలపాలి

నిథమ్‌లో జాతీయ క్రీడా వారోత్సవాల్లో పాల్గొన్న మంత్రి

**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజక వర్గం గచ్చిబౌలిలో పర్యాటక-అతిథ్య రంగంలో కొత్త ధోరణులపై దృష్టి పెట్టాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం నిథమ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్) లో జాతీయ క్రీడా వారోత్సవాలను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఆగస్టు 28 నుండి 31 వరకు జరిగే ఈ వారోత్సవాల్లో ఆరోగ్యం, శ్రేయస్సు, సంస్థాభివృద్ధి అంశాలపై వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని సమూహ యోగాసనాలు, ధ్యానం చేశారు. ఈ శిబిరాన్ని నిథమ్ యోగా శిక్షకురాలు స్మృతి పాండే నిర్వహించారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు ... నిథమ్ విద్యార్థులు, అధ్యాపకులతో ఇష్టాగోష్టి ..మిగతా 2లో




### గణనాథుడి ఆశీస్సులు
## ప్రతి ఒక్కరిపై ఉండాలి

రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్దేవుపల్లి డివిజన్ గణేష్ నగర్ కాలనీలోని బంగారు మైసమ్మ దేవాలయంలో గణనాథానికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

2





### శంషాబాద్ విమానాశ్రయంలో
## బుల్లెట్ల కలకలం

శంషాబాద్ విమానాశ్రయంలో సిఐఎస్ఎఫ్ అధికారుల తనిఖీలు

ఓ ప్రయాణికుని వద్ద ఎనిమిది బుల్లెట్లు స్వాధీనం

శంషాబాద్ విమానాశ్రయం నుండి అమృత్‌సర్ వెళ్తున్న ప్రయాణికుడు

పంజాబ్‌కు చెందిన సుఖ్దీప్ సింగ్ అనే ప్రయాణికుడు అరెస్టు కేసు నమోదు

2

### యూరియా అందించడంలో
### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
# విఫలం

యూరియా కోసం బారులు తీరిన రైతులు

రైతుల ఇబ్బందులు రాష్ట్ర ప్రభుత్వానికి పట్టదా

జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

2



# శంషాబాద్ విమానాశ్రయంలో బుల్లెట్ల కలకలం

**శంషాబాద్ విమానాశ్రయంలో సిఐఎస్ఎఫ్ అధికారుల తనిఖీలు**

**ఓ ప్రయాణికుని వద్ద ఎనిమిది బుల్లెట్లు స్వాధీనం**

**శంషాబాద్ విమానాశ్రయం నుండి అమృత్‌సర్ వెళ్తున్న ప్రయాణికుడు**

**పంజాబ్‌కు చెందిన సుఖ్బీర్ సింగ్ అనే ప్రయాణికుడు అరెస్టు కేసు నమోదు**





**రాజేంద్రనగర్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుల్లెట్లు లభ్యం తీవ్ర కలకలం చెలరేగింది. శంషాబాద్ ఎయిర్పోర్ట్ ఔట్ పోస్ట్ సిఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ఇండిగో (6-6076) అభిమానంలో ఢిల్లీ మీదుగా అమృత్సర్ వెళ్లేందుకు పంజాబ్ రాష్ట్రం భవాని గడ్ ప్రాంతానికి చెందిన సుఖ్బీర్ సింగ్ అనే ప్రయాణికుడు శంషాబాద్ విమానాశ్రయం వచ్చాడు శంషాబాద్ విమానాశ్రయంలో సిఐఎస్ఎఫ్ పోలీసులు లగేజ్ తనిఖీలు చేస్తుండగా అతని లగేజ్ బ్యాగులో బుల్లెట్లు ఉన్నట్టు స్కానింగ్ లో గుర్తించారు. ప్రయాణికున్ని అదుపులోకి తీసుకొని అతని బ్యాగులో నుండి 8 లైవ్ బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అతని విచారించగా అతని వద్ద బుల్లెట్లకు సంబంధించిన ఎలాంటి లైసెన్స్ పత్రాలు లేవని పోలీసులు గుర్తించారు అతని వద్ద నుండి బుల్లెట్లు స్వాధీనం చేసుకొని సుఖ్బీర్ సింగ్ అనే ప్రయాణికుడి పై ఆమ్స్ యాక్ట్ 1959 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



**మహేశ్వరం, ఆగస్టు 28,(ప్రజా జ్యోతి):** యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. యూరియా కోసం కందుకూరులో ధర్నా చేస్తున్న రైతుల విషయాలు తెలుసుకొని సబితా ఇంద్రారెడ్డి అక్కడికి వచ్చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరా లో విఫలం చెందని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతను సకాలంలో యూరియా పంపిణీ చేయకుండా రైతులను హరిగోస పెడుతున్నాయన్నారు. యూరియా కోసం రైతులు యూరియా కోసం ఉదయం నుంచి బారులు తీరుతున్నారన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. మహేశ్వరం,కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద, రైతులు యూరియా కోసం క్యూ లైను కట్టారు.యూరియా సమస్య గురించి సబితా ఇంద్రారెడ్డి రైతులను అడిగి తెలుసుకున్నారు.పోలీసుల చేత రైతులకు టోకన్లు ఇస్తున్నారన్నారు. రైతుల నుంచి ఆధార్ కార్డు,భూమి పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకొని స్లిప్ పద్ధతిలో యూరియాను సరఫరా చేస్తున్నారు.మరో ప్రక్క బ్లాక్ మార్కెట్లో యూరియాను అమ్ముతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ వాన చినుకులు పడగానే అన్నదాతకు రైతు బంధు వేసే వారన్నారు.ప్రభుత్వం దగ్గర, వ్యవసాయ శాఖ అధికారుల దగ్గర సరియైన సమాచారం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, లక్ష్మీ నరసింహా రెడ్డి, కామేష్ రెడ్డి,పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక-ఆతిథ్య రంగంలో కొత్త ధోరణులపై దృష్టి పెట్టాలి

మొదటి పేజీ తరువాయి...

నిర్వహించారు.నిథమ్ ను అగ్రగామి సంస్థగా నిలిపేందుకు విద్యార్థులు, అధ్యాపకులు కృషి చేయాలన్నారు. అంతర్జాతీయ విద్యార్థులు,పర్యాటకులను ఆకర్షించేలా నిథమ్ ను తీర్చిదిద్దాలని చెప్పారు. కొత్త విద్యా కార్యక్రమాలు,స్వల్పకాలిక, నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెట్టాలని, విద్యా%-%శిక్షణా పరిధిని విస్తరించాలని, ఉద్యోగ, పారిశ్రామికావకాశాలను విస్తరించాలని దిశానిర్దేశం చేశారు.క్యాంపస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వాతావరణాన్ని మరింత మెరుగుపరచాలని సూచించారు.ప్రభుత్వం తరపున నిథమ్ కు సంపూర్ణ సహకారం అందిస్తామని,పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ తో చర్చించి నిథమ్ ను మరింత అభివృద్ధి చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని డైరెక్టర్



కు సూచించారు. నిథమ్ ను జాతీయ స్థాయి ప్రీమియర్ ట్రెనింగ్, రీసెర్చ్,కన్సల్టెన్సీ సంస్థగా తీర్చిదిద్దడంలో డైరెక్టర్,అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు చేస్తున్న కృషిని మంత్రి ఈ సందర్భంగా అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత పర్యాటక, ఆతిధ్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని,ప్రముఖ పర్యాటక కేంద్రాలలో మౌలిక సదుపాయాలను కల్పించాలని నిర్ణయించిందన్నారు.అలాగే,రాష్ట్రంలోని చారిత్రక,సాంస్కృతిక ప్రాముఖ్యం కలిగిన పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసి,వాటికి ప్రపంచ స్థాయిలో బ్రాండింగ్, ప్రచారం కల్పించేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. పర్యాటక కేంద్రాలకు కనెక్టివిటీ పెంచి, పర్యాటక వసతి,సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పర్యాటక, ఆతిధ్య రంగంలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని,ప్రైవేట్ సంస్థలు పెట్టుబడులు పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిథమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటరమణ,శ్రీకారా హాస్పిటల్స్ సీనియర్ డాక్టర్లు.పి.ఎల్.ఎన్. పటేల్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట

మొదటి పేజీ తరువాయి...

సాధించిన పెద్దపల్లి కి చెందిన చికిత తనపర్తికి గురువారం శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్.

ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన చికిత తనిపర్తి ప్రపంచ స్థాయిలో జరిగిన అర్చరి యూత్ ఛాంపియన్షిప్ లో బంగారు పతకం సాధించడం తెలంగాణ రాష్ట్రానికే కాకుండా భారతదేశానికే ఎంతో గర్వకారణం అన్నారు. బంగారు పతకం సాధించిన చికిత తనిపర్తికి తెలంగాణ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున అభినందనలు తెలుపుతున్నాను అన్నారు. క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తుందన్నారు.చికిత తనిపర్తి రాబోయే రోజుల్లో మరిన్ని బంగారు పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

బంగారు పతకం విజేత చికిత తనిపర్తి మాట్లాడుతూ మా నాన్న కృషితో సహకారంతో ప్రపంచ స్థాయిలో బంగారు పతకం సాధించడం జరిగిందని అన్నారు. తనకు సహకరించిన






తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని బంగారు పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి భారతదేశానికి మంచి పేరు తీసుకువస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రైమ్ వాలీబాల్ లీగ్‌కు ప్రభుత్వ మద్దతు

**సీజన్-4 బ్రోచర్ ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):** క్రీడలను అమితమైన అభిరుచితో స్వీకరించే రాష్ట్రం తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 4వ సీజన్ కోసం హైదరాబాద్‌కు ప్రైమ్ వాలీబాల్ లీగ్‌ను స్వాగతించడం హర్షణీయం అన్నారు. అక్టోబర్ 2 ప్రైమ్ వాలీబాల్ లీగ్ యొక్క నాల్గవ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మద్దతుతో హైదరాబాద్ ఈ టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇస్తుంది. గురువారం రాష్ట్ర క్రీడలు, యువజన సేవల మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్(యాట్, సి) స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ ఐఏఎస్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్, ఎండీ శివ చరణ్ రెడ్డి, ఎ.సోనిబాలా దేవి ఐఎఫ్ఎస్, లీగ్ సీజన్ 4ని నిర్వహించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతును ప్రకటిస్తూ పీవీఎల్ సీజన్-4 పోస్టర్‌ను సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా ఆవిష్కరించారు.

# గణనాథుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి):** గణనాథుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవ్పల్లి డివిజన్లోని గణేష్ నగర్ కాలనీలో బంగారు మైసమ్మ దేవాలయంలో ఏర్పాటుచేసిన గణనాథునికి తొలి పూజ చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా స్వామిని ప్రత్యేకంగా పూజించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను



తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని విఘ్నేశ్వరుడుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. వాడ వాడల వెలిసే గణేష్ మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు.

ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా సహా అన్ని మండల గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు చూడాలన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## సోమారపు రవి ఎస్సీ సెల్ పార్లమెంట్ ఇన్చార్జి

# ఇందిరమ్మ కమిటీ మెంబర్

**మోమిన్ పేట్ ఆగస్టు 28(ప్రజా జ్యోతి )**
కేంద్ర ప్రభుత్వము రాష్ట్రానికి ఇవ్వవలసిన యూరియా కోటాను తగ్గించడం ద్వారా రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత ఏర్పడింది కేంద్ర ప్రభుత్వము యూరియా సరఫరా విషయంలో ఘోరంగా విఫలమైంది రాష్ట్రంలో కొందరు బారాస ప్రేరేపిత ఆందోళనలను చేస్తున్నారు కేంద్ర ప్రభుత్వము మన రాష్ట్రమునకు వానకాలము సీజన్ వరకు 8.30 లక్షల టన్నుల యూరియాను ఇవ్వాలి అయితే కేంద్ర ప్రభుత్వము ఇప్పటివరకు 5.72 లక్షల టన్నులు మాత్రమే ఇచ్చింది దీని ద్వారా రాష్ట్రంలో కొరత ఏర్పడింది రామగుండంలోని ఎరువుల కర్మాగారం నుంచి మొత్తం కేటాయింపులు తెలంగాణకే ఇవ్వాలి కేంద్రము భాజాపనేతలు వారి అసమర్థతను రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టాలని చూస్తున్నారు రాష్ట్రంలో రైతుల ముసుగులో బారాస నాయకులు ఆందోళనలు నిరసనలు చేస్తున్నారు రాష్ట్రంలోని ప్రజలు వాస్తవాలను తెలుసుకొని భాజాపాను బారాసాను నమ్మక రాష్ట్ర ప్రభుత్వము కాంగ్రెస్తో కలిసి కేంద్రంపై పోరాడి పూర్తి వాటా సాధించుకుందాం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము అభివృద్ధి సంక్షేమమును జోడు గుర్రాల వలె ముందుకు నడిపిస్తూ పాలన కొనసాగుతుంది రైతులకు రుణమాఫీ రైతు భరోసా అర్హులైన ప్రతి



పేదలకు ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అర్హులైన ప్రతి కుటుంబానికి 500 కు గ్యాస్ ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వడం జరుగుతుంది ప్రతి గ్రామ గ్రామాన అభివృద్ధిలో రాష్ట్రము దూసుకుపోతుంది ఈ యొక్క కార్యక్రమాలను చూసి ప్రతిపక్షాల పార్టీల వారు స్థానిక సంస్థ ఎన్నికలలో గెలువమని తెలుసుకొని కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని తెలుసుకొని ఓర్వలేక నిందలు వేసి ప్రభుత్వాన్ని బదులాం చేసేటటువంటి ప్రయత్నం చేస్తున్నారు ఇటువంటి ప్రయత్ననాని ప్రజలు ఎవరు కూడా ప్రతిపక్షాల వారిని నమ్మే పరిస్థితిలో లేరు ఈ యొక్క వికారాబాద్ నియోజకవర్గంలో శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు గ్రామ గ్రామాన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ముందుకు దూసుకుపోతున్నారు రాష్ట్రములో రేవంత్ రెడ్డి పాలన ప్రజాపాలన సంక్షేమ పాలన కొనసాగుతుంది

# వరుస బైక్ దొంగతనాలను చేదించిన చందానగర్ పోలీసు

**శేరిలింగంపల్లి,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):**
శేరిలింగంపల్లి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న చంద్రయాన్ గుట్టకు చెందిన అలవాటుపడిన పాత నేరస్తుడు అయిన షేక్ అబ్దుల్ నయీమ్ ను చందానగర్ పోలీస్ స్టేషన్ నేర పరిశోధన సిబ్బంది సిసి కెమెరాలు,ఇతర ఆధారాల ద్వారా గుర్తించి అతనిని పట్టుకొని తమదైన శైలిలో విచారించగా నేరస్తుడు తాను చేసిన నేరాలను ఒప్పుకొని, చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2 మోటార్ సైకిళ్ళు,ఒక ట్రాలి ఆటోను దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. చందానగర్ పోలీసువారు నిందితునివద్ద నుండి ఇట్టి కేసులకు చెందిన ఒక ఫాషన్ ప్రొ, హీరో గ్లామర్ మోటార్ సైకిళ్ళు,ఒక ట్రాలి ఆటోను స్వాధీనపరుచుకున్నారు.ఇట్టి నేరస్తుడు గతంలో శంషాబాద్, చంద్రయాన్ గుట్ట, శాలిబండ, షాహినాయత్ గంజ్, బాలాపూర్ పోలీస్ స్టేషన్ల



నుండి దొంగతనం కేసులలో రిమాండు కాబడినాడు. ఇతనిని గురువారం చందానగర్ పోలీసువారు అరెస్టు చేసి రిమాడుకు తరలించినారు.ఇట్టి కేసులలో చందానగర్ డిటెక్టివ్ సిబ్బంది లింగంపల్లి,చందానగర్, ఓల్డ్ ఎంఐజి నుండి మొదలుకొని హైదరబాద్ పాతబస్తీలోని టపచ్చపుత్ర, కాలపత్తర్, ఫలక్ నామ, చంద్రయాన్ గుట్ట ఏరియాలలోని అన్ని సిసి టివి కెమెరాలను ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి ఇట్టి నేరస్తుదిని తేదీ 28.08.2025 నాడు పట్టుకోవడం జరిగింది.ఇట్టి కేసులో విశేష ప్రతిభ కనబర్చిన కానిస్టేబుళ్ళు బుచ్చి రెడ్డి, ప్రభాకర్, విట్టలయ్య, ఎస్ ఐ నర్సింహా రెడ్డిలను చందానగర్ డిఐ ఎన్.భాస్కర్ మరియు మియాపూర్ డివిజన్ ఏసిపి శ్రీనివాస్ కుమార్ వారిని అభినందించినారు.

# గణనాథుడి" కృపా కటాక్షాలు ప్రజలపై సంపూర్ణంగా ఉండాలి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 28(ప్రజా జ్యోతి)** 125 – గాజుల రామారం డివిజన్ లోని మిథిలా నగర్ లో "మిథిలా సేవా సంఘ్" గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆ గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు...విఘ్నాలను తొలగించే దైవం ఆ వినాయకుడి ఆశీస్సులు ప్రజలపై సంతోషంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు మిథిలా సేవా సంఘ్ నాయకులు రవీంద్రనాథ్ ఠాగూర్, చెంగల్ రాయుడు, పోతినేని ప్రవీణ్, చంద్ర మోహన్, విజయ్, శ్రవణ్, వెలగపూడి శ్రీనివాస్, రమేష్, వెంకట్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్,



బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, శ్రీకర్ గుప్తా, సాంబశివ రెడ్డి, చిన్నా చౌదరి, స్వామి, వైఎస్, శివనాయక్, ప్రసాద్, అర్పితా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర పూజలో పాల్గొన్న సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ వెనకాల హనుమాన్ మందిరంలో బుధవారం రోజు నిర్వహించిన గణపతి ప్రత్యేక పూజలోన వాంద్గి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాలు, మతాలలకు అతీతంగా సోదర భావంతో వినాయక ఉత్సవాల నిర్వహించు కోవడం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం. ప్రజలు రైతులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరునికోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏంసి డైరెక్టర్ అనూఫ్, రవి,అర్చకులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని పూజలో తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొగులప్ప దంపతులు



**యాలాల్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా యాలాల మండలం జక్కేపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన వినాయకుని సన్నిధిలో తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దంపతులు ఉప్పరి మొగల్ అప్ప ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక్ విగ్నేశ్వరుడు సకల సంపదలను ఆయుష్ ఆరోగ్యాలను ప్రజలందరికీ ఇవ్వాలని గ్రామంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషా లతో ఉండే విధంగా ఆశీర్వదించాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు అంతేకాకుండా పశువ సంపద పాడి పంటలు పండి ప్రజలందరూ ఆనందంగా ఉండాలని నా కోరిక అని తెలిపారు

## భారీ వర్షం...నిలిచిన రాకపోకలు,

**కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగు ను సందర్శించిన ఎస్ఐ సున్నం రాఘవేందర్,**



**ధారూర్ ఆగస్ట్ 28 (ప్రజా జ్యోతి)** మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కోట్ పల్లి ప్రాజెక్ట్ లోకి వరద నీరు భారీగా వచ్చి చేరింది.దీంతో ప్రాజెక్టు నీటిమట్టం పెరిగింది.వరద ఉధృతికి నాగసమందర్ గ్రామానికి వెళ్లే రోడ్డు అలుగు ప్రాంతంలో ఉదృత్వంగా ప్రవహిస్తుండడంతో బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు నాగసమందర్, ధారూర్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.దీనితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ధారూర్ ఎస్ఐ సున్నం రాఘవేందర్ కోట్ పల్లి అలుగును సందర్శించి రోడ్డుకు ఇరువైపులా పోలీసు భారీ కేడ్లు ఏర్పాటు చేయించారు.అలుగు ఉదృత్వంగా ప్రవహించడం తో రాత్రి వేళలో ఈ దారిన వాహనదారులు ఎవ్వరు కూడా రాకూడదని సూచించారు.

# మణికొండలో వర్షానికి దెబ్బతిన్న రోడ్డు

# మరమ్మతులు చేపట్టాలి

**వర్షం నీరు వెళ్లేందుకు వీలుగా డ్రైనేజీ వ్యవస్థ చేపట్టాలి**

**మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాక**

**మణికొండ మున్సిపాలిటీలో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**





**రాజేంద్రనగర్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** మణికొండలో వర్షానికి దెబ్బతిన్న రోడ్డు మరమ్మతులు చేపట్టాలని మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాక డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో దెబ్బతిన్న రోడ్లతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గమనించి గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ట్రైల్స్ గేటెడ్ కమ్యూనిటీ నుండి భాగ్యలక్ష్మి కాలనీ రోడ్డు చాలా చోట్ల భారీ వర్షాలకు గుంతల మయంగా మారిందన్నారు. ఈ రోడ్డు పనులు నాసిరకంగా వేయడం వల్లే డ్రైనేజీ కవర్లు పొంగి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులుగా మారాయి అన్నారు ఈ రోడ్డు రెండు పక్కల నుండి వర్షం నీరు వచ్చి రోడ్డు మధ్య ప్రాంతంలో నిలవడం వలన వర్షపు నీరు పోయేందుకు వీలు లేకుండా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందన్నారు అధికారులకు అనేక మాలలు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. పంచవటి కాలనీ, లాంకో హిల్స్ సబ్ స్టేషన్, లక్ష్మీ నగర్ కాలనీలో కూడా పూర్తిగా రోడ్లు దెబ్బ తిన్నాయని కనీసం పాదచారుల కూడా నడవడానికి తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి మున్సిపాలిటీ పరిధిలో దెబ్బతిన్న రోడ్డు మరమ్మతులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డమీద నరేందర్, యాలాల కిరణ్, షేక్ అరీఫ్, మహమ్మద్, సుమన్, ప్రవీణ్, బాబురావు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కి చేరిన ఓటరు జాబితా

**అభ్యంతరాలు ఉంటే 30 తేదీలోపు తెలపండి**

**గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి**



**మోమిన్ పేట్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి** మోమిన్ పేట రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన మేరకు గురువారం నాడు గ్రామస్థాయి ఓటరు జాబితా పోలింగ్ కేంద్రాలకు చేరింది. వార్డు ప్రకారం ఓటర్ జాబితాను గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది దీనిలో ఏ వార్డులో ఎవరి ఓటు ఉందో పరిశీలించుకోవచ్చని గ్రామపంచాయతీ కార్యదర్శి సెక్రెటరీ రవి ఓటర్లకు సూచించాడు ఈనెల 30వ తారీకు వరకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఆయన తెలిపారు

## సయ్యద్‌పల్లి గ్రామంలో ఉర్సు ఉత్సవాలో పాల్గొన్న ఎమ్మెల్యే



**పరిగి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలం సయ్యద్‌పల్లి గ్రామంలోని దర్గాలో జరిగిన ఉర్సు ఉత్సవాలలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్ రెడ్డి తోపాటు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో కలిసి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారిని ముస్లిం మత పెద్దలు ఘనంగా సన్మానించారు.

## వినాయకుని సేవలో మాజీ జెడ్పిటిసి



వికారాబాద్ జిల్లా యలలమండలం యలల గ్రామంలోని మార్కండేయ దేవాలయంలో ప్రతిష్టించిన గణేష్ ని యలల మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు యలల మాజీ సర్పంచ్ సిద్ధిరాల సులోచన సిద్దిరాల శ్యాంప్రసాద్ దంపతులు పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామానికి చెందిన నాయకులు రాపోలు రాములు నాగారం పాండు యాదయ్య కురువ కృష్ణయ్య భాస్కర్ చారి కిషన్ రావు పండరి ప్రభాకర్ డబ్బా నర్సింలు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు

## పరిగి తుంకలగడ్డ సిసి రోడ్డు పాడవ్వకుండా చూడాలి

**అసంపూర్తిగా డ్రైనేజీ పనులు చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి**

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య డిమాండ్**



**పరిగి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** పరిగి నుండి తుంకుల గడ్డ కు వెళ్లే రోడ్డు వాగు దగ్గర గతంలో సీసీ రోడ్డు వేసిన కాంట్రాక్టర్ సీసీ రోడ్డు పక్కన వెయ్యవలసిన డ్రైనేజీ అసంపూర్తిగా వెయ్యడం వల్ల మొన్నటి భారీ వర్షాలకు సీసీ రోడ్డు పక్కన ఉన్న అసంపూర్తి డ్రైనేజీ మొత్తం కొట్టుకపోయిందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య అన్నారు. ప్రస్తుతం ఉన్న సీసీ రోడ్డు కొట్టుక పొయ్యే ప్రమాదం ఉందని, వెంటనే సీసీ రోడ్డు పక్కనే మట్టి పోసి సీసీ కొట్టుకపోకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం పరిగి ఏరియా కమిటీ నుండి డిమాండ్ చేశారు. గురువారం ఆ ప్రాంతాన్ని సిపిఎం బృందం పర్యటించి పరిశీలించారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ గత వారం పడిన భారీ వర్షలకు సీసీ రోడ్డు పక్కన అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ మొత్తం కొట్టుకొని పోయిందని, ప్రస్తుతం లక్షల రూపాయలతో వేసిన సీసీ రోడ్డు వర్షాలకు కొట్టుక పొయ్యే ప్రమాదం ఉందని, వేంటనే మున్సిపల్ కమిషనర్ స్పందించి సీసీ రోడ్డు పక్కన మట్టి పొయ్యాలని ఇప్పటికే తుంకుల గడ్డ వాసులు కమిషనర్ దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదని, అదేవిదంగా అరకొర పనులు చేసి బిల్లులు డ్రా చేసిన కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కమిషనర్ స్పందించకుంటే మున్సిపల్ కార్యాలయంను సిపిఎం ఆధ్వర్యంలో ముద్దటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు. ఎండీ. హబీబ్, సత్యయ్య, లాలప్ప, అంజి, మహిమద్, ఆసిద్, కరీం, రఫీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

**సికింద్రాబాద్ ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హస్మత్ పేట అంబేద్కర్ చౌరస్తా వద్ద ముగ్గురు వ్యక్తులపై దాడికి పాల్పడడంతో ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు బోయినపల్లి సిఐ తిరుపతి రాజు,ఎస్సై శివశంకర్ లు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 27న తలసాని యవంత్ యాదవ్,తన బంధువు వంశీ,టి మనీష్ లతో కలిసి హస్మత్‌పేటలోని తన ఇంటి నుండి సికింద్రాబాద్‌కు గణేష్ మండపాలను సందర్శించడానికి కారులో వెలుతున్న సమయంలో హస్మత్‌పేటలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో కొంతమంది వ్యక్తులు మద్యం మత్తులో రోడ్డుపై గొడవ పడుతున్నారు,రోడ్డు మధ్యలో వారి బైక్ లు పార్క్ చేసి రోడ్డుకు అడ్డంగా ఉండి అందర్నీ ఇబ్బందులకు గురి చేశారు.అటుగా వెలుతున్న యువంత్ కారు హారన్ కొట్టినప్పటికి వారు అక్కడి నుండి కదలలేదు.వారి వద్దకు వెళ్లి వారిని రోడ్డుపై నుండి వెళ్లిపోవాలని కోరారు.దీంతో మద్యం మత్తులో ఉన్న నిందితులు వారిని అసభ్యకరంగా దుర్భాషలాడి,వారిపై దాడి చేసి వారిని కొట్టి,బట్టలు చింపేశారు.ఈ క్రమంలో బాధితుని లాకెట్ ,ఉంగరం, బంగారు గొలుసు కనిపించకుండా పోయాయి.తరువాత వారు అతని బంగారు గొలుసును కనిపెట్టారు,కానీ మిగిలిన వాటిని కనుగొనలేకపోయారు.ఈ సంఘటనలో అతని కజిన్ సోదరుడి వంశీ ఫోన్ దెబ్బతిందని,నిందితులు మాతో గొడవపడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని కూడా బెదిరించారు.తరువాత వారిపై దాడి చేసిన వ్యక్తులు ఫయాజ్,రియాజ్,బబ్లు,మరి కొంతమంది అని తెలుసుకొని. తమను దుర్భాషలాడమే కాకుండా దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 12 టెక్నికల్ అఫీషియల్‌గా

# శ్వేతా రెడ్డి ఎంపిక

**చేవెళ్ల ఆగస్టు 28(ప్రజా జ్యోతి):** ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 12 టెక్నికల్ అఫీషియల్ గా చిర్మని శ్వేతా సత్యశివారెడ్డి ఎంపికయ్యారు. చేవెళ్ల మండలం చన్వెల్లి గ్రామానికి చెందిన శ్వేతా సత్య శివారెడ్డి ప్రస్తుతం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డాన్ బాస్కో పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయు రాలుగా పనిచేస్తున్నారు. ఇటీవల ఢిల్లీలో ఏకెఎఫ్ఐ నిర్వహించిన శిక్షణ శిబిరంలో తెలంగాణ తరపున పాల్గొని అర్హత సాధించారు. ఇలా దేశ వ్యాప్తంగా నిర్వహించిన ప్రో కబడ్డీ లీగ్ పోటీల కోసం టెక్నికల్ అఫీషియల్ గా ఎంపికైన 44 మందిలో శ్వేతా రెడ్డి ఒకరిగా నిలిచారు. అనంతరం హైదరాబాద్ లోని బాచుపల్లి లో కాసాని కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుండి 20 వరకు సీజన్ 12 కోసం నిర్వహించిన టెక్నికల్ అధికారుల ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ శిక్షణ పూర్తి చేసుకున్నారు. భారతదేశంలో ఇటీవల ఆదరణ పొందుతున్న ప్రో కబడ్డీ సీజన్ 12 పోటీలు ఆగస్టు 29 నుండి అక్టోబర్ 23 వరకు వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీలో సాగనున్నాయి. అయితే



జైపూర్ లోని ఇండియా హాల్ ఎస్ఎంఎస్ స్టేడియంలో సెప్టెంబర్ 12 నుండి 27 వరకు సాగే సీజన్ 12 ప్రో కబడ్డీ లీగ్ పోటీలకు టెక్నికల్ ఆఫీషియల్ గా శ్వేతా రెడ్డి విధులను నిర్వహించనున్నారు.దీంతో తెలంగాణ తరపున ప్రో కబడ్డీ టెక్నికల్ అఫీషియల్ గా ఎంపికైన తొలి క్రీడాకారిణిగా ఘనత సాధించారు. శ్వేతా రెడ్డి గతంలో జాతీయస్థాయి పాఠశాల స్థాయిలో నవోదయ పాఠశాల తరపున కబడ్డీ 2009 పోటీలలో , అనంతరం ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో రాష్ట్రం తరపున పాల్గొని తన ప్రతిభను చాటారు. అలాగే ఫిజికల్ ఎడ్యుకేషన్ లో బీపీఎడ్,ఎంపీఎడ్ లు పూర్తి చేసి వివిధ స్థాయిల పోటీలలో పాల్గొన్నారు. ఇటీవల పాఠశాల స్థాయిలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు వివిధ ప్రాంతాలు, రాష్ట్రాలలో జరిగిన కబడ్డీ పోటీలకు రెఫరీగా పాల్గొన్నారు.భారతీయ ఆటగా ఇటీవల దేశంలో ప్రాచూర్యాన్ని పొందుతున్న కబడ్డీ పోటీలలో ముఖ్యంగా ప్రో కబడ్డీ 12వ సీజన్ కు తను టెక్నికల్ అఫీషియల్ గా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని, బాధ్యతను, కబడ్డీ పై ఆసక్తిని మరింత పెంచిందని శ్వేతా రెడ్డి అన్నారు. తమకు ప్రోత్సహించిన ద్రోణాచార్య అవార్డు గ్రహీత, ప్రో కబడ్డీ కర్త, క్రీయ గా పేరు పొందిన టెక్నికల్ డైరెక్టర్ ఈ. ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హెడ్ కోచ్ (రిటైర్డ్) నటరాజన్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు ఏ కె ఎఫ్ ఐ వైస్ ప్రెసిడెంట్ కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఎం . మహేందర్ రెడ్డి, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ రిఫరీ బోర్డ్ చైర్మన్ పి . సత్యనారాయణ, కన్వీనర్ అనిల్ కుమార్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ పెద్దలకు,తనకు సహకరించి ప్రోత్సహించిన డాన్ బాస్కో పాఠశాల యాజమాన్యం కు శ్వేతారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం జిల్లా సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.ఆనంద్ కు మెమో జారీ,

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,



**వికారాబాద్ ప్రతినిధి ఆగస్ట్ 28 (ప్రజా జ్యోతి)** విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు జిల్లా సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.ఆనంద్ కు మెమో ను వికారాబాద్ జిల్లా కలెక్టర్ జారీ చేశారు.గురువారం వికారాబాద్ జిల్లా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పని చేస్తున్న 9 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కలెక్టర్ అనుమతులు తీసుకోకుండా బదిలీ చేయడం జరిగిందని,సిబ్బంది అందుబాటులో లేనందున పరిపాలన పనులకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఆటంకం ఏర్పడినందున మెమో జారీ చేయడం జరిగిందని,అట్టి మెమో కు ఒక్క రోజులో నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఓటర్ జాబితా ప్రదర్శన



**ధారూర్ ఆగస్ట్ 28(ప్రజా జ్యోతి)** మండలంలోని వివిధ గ్రామ పంచాయ తీలు,మండల పరిషత్ సమీపంలో నోటీస్ బోర్డుపై ఓటర్ జాబితాను అతికించామని ఓటర్ జాబితాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నట్లైతే ఆయా గ్రామ కార్యదర్శులకు తెలపాలని ఎంపీడీఓ నరసింహులు తెలిపారు.ప్రదర్శించిన జాబితాలపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా వాటిపై చర్చించేందుకు రాజకీయ పార్టీల అధ్యక్షులు,కార్యదర్శులతో ఈనెల 30న ఉ.11 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించినట్లు మండల అభివృద్ధి అధికారి నర్సింలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్.సూపర్డెంట్ సుశీల్ కుమార్ షిండే,కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బాలయ్య నగర్ లో గణనాధునికి ఘనంగా పూజలు



**కుత్బుల్లాపూర్ 28 ఆగస్టు ప్రజా జ్యోతి** బాలయ్య నగర్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో బాలయ్య నగర్ అధ్యక్షులు ఈ నగేష్ అధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుతున దేవస్థానం కమిటీ. బాలయ్య నగర్ అధ్యక్షులు నాగేష్ మొదటి రోజు పూజలో పాల్గొని ఆయన మా బస్తీలో కుల మతానికి అతీథంగా ప్రతి సంవత్సరం ఇలానే జరుపుకుంటాము ఆ గణనాధుని బాలయ్య నగర్ ప్రజల ప్రతి ఒక్కరి మీద కరుణాకటాక్షాలు ఉండాలని గణనాధుని కోరుకుంటున్నాం అని అన్నారు. దేవస్థానం కమిటీ సభ్యులు ఈ. తుకారాం .ర. శ్యాంసుందర్ .గంగయ్య . సి హెచ్. శైలు .గోకుల్ సింగ్. సునీల్ వర్మ .జి ప్రేమ కుమార్.ఈ జానకిరామ్.ఎ వంశీ క్రిష్ణ .జి ధనుష్ కుమార్. ఈ సాయి క్రిష్ణ . ఎం. రాజ్ కుమార్. ఎం సాయి కుమార్ .పి క్రిష్ణ .ఆకాష్. ఎన్ శంకర్ .జె సూరి ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులు బాలయ్య నగర్ ప్రజలు పాల్గొన్నారు

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖంగా ఉండాలి

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

### కాటేదాన్ లోని బిజెపి కార్యాలయంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు



**రాజేంద్రనగర్, ఆగష్టు 28 (ప్రజా జ్యోతి)** విఘ్నేశ్వరుడి ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖంగా ఉండాలని మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వినాయక చవితి పర్వదినన్నీ పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవ్పల్లి డివిజన్ కాటేదాన్లోని బీజేపీ పార్టీ కార్యాలయం వద్ద రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, డివి జన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి భక్తులకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనా ధునికి బిజెపి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలం దరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ మట్టి వినాయకులను ప్రతిమలనే ప్రతిష్టించాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ప్రజలందరూ శాంతి యుత వాతావరణంలో పండుగను జరుపుకో వాలని తెలిపారు. విఘ్నేశ్వరుడి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారో గ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. అదే విధంగా వర్షాల నేపథ్యం లో మండప నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాల ని ఎలాంటి ఇబ్బందులు సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు పాండు యాదవ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్, మురళీధర్ రెడ్డి, రమేష్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ శేఖర్, పాల్గొన్నారు.



## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 28(ప్రజా జ్యోతి)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి (కుత్బుల్లా పూర్ నియోజకవర్గం) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 20, 21, 22, 23 డివిజన్లలో శ్రీ సాయి నగర్, దేవేందర్ నగర్, ఆదిత్య కాలనీ, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్, రామకృష్ణ ఎంక్లేవ్, వాసవి లేఔట్, ప్రశాంతి గోల్డెన్ హిల్స్ స్మశాన వాటిక కొరకు మరియు పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి అతిత్వరలో వారి సమస్యని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ నాయకులు, సీనియర్ నాయకులు, పాస్టర్లు మరియు తదితరులు పాల్గొన్నారు

# యూరియా కోసం బారులు తీరిన రైతులు

**మేకగూడలో తెల్లవారుజామున నుంచే క్యూ లైన్..!**

**పోలీసుల పర్యవేక్షణలో యూరియా బస్తాల పంపిణీ**




**నందిగామ, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో యూరియా కోసం రైతులు ఆరిగోస పడుతున్నారు. ఎండ వానని లేకుండా క్యూ లైన్ లో వేచి చూస్తున్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని మేకగూడ పిఎసిఎస్ ముందు యూరియా కోసం బారులు తీరిన రైతన్నలు. మేకగూడ పిఎసిఎస్ పరిధిలో పెంజర్ల, కొడిచర్ల, సిద్దాపూర్ కోడిచెర్ల తండా, వై ఎం తాండా పులిచెర్లకుంట తండా, ఇన్ముల్ నర్వతో పాటు మేకగూడ గ్రామపంచాయతీ పరిధిలో కొన్ని తండాలు గ్రామాలు ఇదే పిఎసిఎస్ పరిధిలోకి వస్తాయి ఆయా గ్రామాల పరిధిలో రైతుల రైతన్నలకు తగిన యూరియాల లభించకపోవడంతో పి ఎస్ ఎస్ ముందు తెల్లవారుజామున 5 గంటల నుంచి రైతులు మహిళా రైతులు పడిగాపులు కాస్తున్నారు. రైతులకు కావలసిన యూరియా అందకపోవడంతో గంటలపాటు పిఎసిఎస్ ముందు వేసి చూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 20 ఏళ్ల నుంచి ఎన్నడూ రైతులకు ఇబ్బందులు రాలేదుమేకం రాజు రైతు మేకగూడ పిఎసిఎస్ ద్వారా యూరియా రైతన్నలకు పంపిణీ చేస్తున్నప్పటికీ 20 ఏండ్ల నుంచి రైతులకు ఎన్నాడు ఎలాంటి ఇబ్బంది రాలేదు.

# దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల ఆగస్టు 28(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో వీరయ్య ఫంక్షన్ హాల్ లో చేవెళ్ల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దెల శివలీల నర్సింలు(చింటు) మామ మద్దెల రామచంద్రయ్య ఇటీవల మరణించగా వారి దశదినకర్మకు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, అబ్దుల్ గని, బొజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరతను తీర్చకుంటే సచివాలయాన్ని ముట్టడిస్తాం

**వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,**





**వికారాబాద్ ప్రతినిధి ఆగస్ట్ 28(ప్రజా జ్యోతి)** రైతులకు యూరియా కొరత లేకుండా చూసుకొవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. వికారా బాద్ పట్టణంలోని పిఏ సియస్ కార్యాలయం దగ్గర ఉదయం 06:00గంటల నుండి వానలో తడుస్తూ బారులు తీరిన రైతులను పరామర్శించిన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...లైన్లో వేచి ఉన్న రైతులతో మాట్లాడి యూరియా కోసం వారు పడుతున్న ఇబ్బందులు కనుక్కున్నారు.ప్రభుత్వం రైతుల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి గాను రైతులతో పాటు క్యూ లైన్ లో నిలబడి నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలా ఎరువుల కోసం సరఫరా కేంద్రాల ముందు బారులు తీరాల్సి వస్తుందని అనుకోలేదని,కెసిఆర్ ముందే చెప్పిన గ్రహించలేకపోయామని రైతులు ఆయనతో చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి రైతులకు పండుగలు లేవు పైగా కుటుంబాన్ని,పొలం పనులను వదిలేసి ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం వరకు యూరియా కోసం లైన్లో వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చింది.తిండి తిప్పలు మాని ఎంతో ఇబ్బంది పడుతూ లైన్లో వేచి ఉన్న సరే ఎరువులు దొరుకుతాయని నమ్మకం లేదు.రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ కేంద్రం నుండి అందాల్సిన వాటా అందకపోవడం వల్లే యూరియా కొరత వస్తుందని చెప్తున్నారు,మరోవైపు ముఖ్యమంత్రి రాష్ట్రంలో అసలు యూరియా కొరతే లేదని చెప్తున్నారు. ఎవరిది నిజం ఎవరిది అబద్ధం కెసిఆర్ గారి పాలనలో గత పది సంవత్సరాలలో ఎప్పుడైనా ఈ పరిస్థితి చూసామా ఇది కృత్రిమ ఎరువుల కొరత అని కాంగ్రెస్ పార్టీ నాయకులె చెప్తున్నారు. ఈ కృత్రిమ కొరత సృష్టిస్తున్నది ఎవరు వారిని గుర్తించారా లేక ఇప్పటికి గుర్తించలేకపోయారా ఒకవేళ గుర్తిస్తే ఎందుకని వారికి చట్టపరంగా శిక్ష విధించడం లేదు.తప్పు ఎక్కడ జరుగుతుంది.సీఎం గారి జిల్లా, స్పీకర్ గారి నియోజకవర్గం వికారాబాద్ జిల్లా కేంద్రంలో పరిస్థితి ఈ విధంగా ఉండడం సిగ్గుచేటు అని అన్నారు.సీఎం,స్పీకర్ దీనిపై సమీక్ష నిర్వహించి,రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులను అందేలా చూడండని అయ్యా సీఎం రాష్ట్రంలో ఎక్కడ సమావేశం నిర్వహించిన లేదా మీడియా సమావేశం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీని,కెసిఆర్, కేటీఆర్ మీద మీ విమర్శలు మాని,రైతులకు సరిపడా ఎరువులు సకాలంలో అందించడం పైన దృష్టి పెట్టండి.పట్టా పాస్ బుక్కులు లేని రైతులకు యూరియా అందించడం కుదరదని చెప్తున్న మీరే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చేయకుండా వదిలేశారు. రైతుల పాస్ బుక్కులు బ్యాంకులలో ఉండిపోయాయని మరిచారా.. ఇప్పుడు వాటిని తీసుకురమ్మంటే ఎక్కడ నుండి

తీసుకొస్తారు.రైతుబంధు ఊసే లేదు,రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదు, సబ్సిడీ పైన అందిస్తామన్న యంత్రాల జాడలేదు.రైతులకు ఉచితంగా ఎరువులుఅందిస్తామన్నారు.ఉచితంగా అందించడం ఎలాగూ చేత కాలేదు కనీసం డబ్బులు ఇస్తామన్నా సరే ఇచ్చే దిక్కులేదు.రాష్ట్రంలో రైతులు యూరియా కోసం వెళ్తే లాఠీ చార్జి చేయడం అమానుషం.

జనహిత అని పేరు పెట్టుకుని రాత్రుల్లో పాదయాత్రలు చేయడం కాదు మీకు చేతనైతే ఇలాంటి ప్రదేశాల్లోకి వచ్చి రైతుల సమస్యలు అడిగి చూడండని సకాలంలో ఎరువులు అందించకుండా ఆలస్యంగా అందిస్తే దానివల్ల ఏం ఉపయోగం ఉండదు, రైతులు సర్వం నష్టపోతారు.యూరియా కొరత ఇలాగే కొనసాగితే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని,అవసరమైతే రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని బిఆర్ఎస్ పార్టీ తరుపున ప్రధాన ప్రతిపక్షంగా,వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బషీర్బాగ్ అమరవీరుల త్యాగాలు వృధా కాలేదు.

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 28(ప్రజా జ్యోతి)** ప్రపంచ బ్యాంకు ఆర్థిక విధానాలను అవలంబించోద్దని, కరెంటు చార్జీలను పెంచొద్దని రెండువేల సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతాంగం చేసిన మహత్తర పోరాటం వల్ల నేడు కరెంటు చార్జీలు ఇంకా సామాన్యులకు అందుబాటులో ఉండటానికి కారణమని దాంట్లో అమరులైనటువంటి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి లా త్యాగం వృధా కాలేదని, వారిని స్మరించుకుంటూ నేడు జగద్గిరిగుట్ట అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రైతులు వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు లేకపోవడం, కరెంటు చార్జీలు కూడా పెంచడానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రయత్నం చేస్తే నాడు కమ్యూనిస్టు పార్టీలు ఇచ్చిన పిలుపునిందుకొని చలో హైదరాబాద్ కి వేలాది మంది రైతులు రాగ దానిని తట్టుకోలేని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరసనకారులపై గుర్రాలతో తొక్కించి పోలీసులతో కాల్పులు జరిపించాడని ఆ కాల్పుల్లో మన ప్రాంతానికి చెందినటువంటి విష్ణువర్ధన్ రెడ్డి, బాలకృష్ణలు మరణించడం చాలా బాధాకరమని ఇప్పటికైనా ఈ ప్రభుత్వాలు వారి అమృత్వాన్ని గుర్తించి వాళ్ళ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రైతులకు అందుబాటులో ఉన్నది అని అంటే అది నాడు కమ్యూనిస్టు చేసిన పోరాటం వల్లేనని, కమ్యూనిస్టులు ఏం చేశారు అని అడిగే వాళ్లకు ఇదే ఒక సమాధానమని, అమరవీరులు చూపినటువంటి పోరాట స్ఫూర్తిని తీసుకొని రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్,, సీనియర్ నాయకులు సి వెంకటేష్, కత్తుల దుర్గయ్య, ప్రజానాట్యమండలి బాబు, శాఖ కార్యదర్శి సహదేవ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు డప్పు రామస్వామి, తొండ వెంకట్, సిపిఐ నాయకులు రాజు, చారి, ఇమామ్, మాముద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ చేయాలని
# ఆందోళనకు దిగిన రైతులు

**యూరియా కోసం రైతుల ఉదయం నుండి ఎదురుచూపులు**

**యూరియా పై అధికారులు నిలదీసిన కందుకూరు రైతులు**

**పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చిన పోలీసులు**

**యూరియా టోకెన్ లను పంపిణీ చేసిన కందుకూరు పోలీసులు**

**రైతులకు సరిపడా యూరియా అందించలేక చేతులెత్తేసిన అధికారులు**




మహేశ్వరం, ఆగస్టు 28,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం వ్యవసాయ శాఖ సహకార సంఘం వద్ద యూరియా లారీ వచ్చిందని సమాచారంతో కందుకూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు యూరియా కోసం ఆశగా ఉదయాన్నే వచ్చి క్యూలైన్లో నిలిచారు. కానీ రైతుల ఉదయం నుంచి ఎదురుచూసిన అందరికీ యూరియా రాకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీస్తూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకానొక దశలో రైతులు ధర్నాకు దిగారు. యూరియా లేక పంట పొలాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే యూరియా కోసం రైతులు ఎదురు చూసిన యూరియా దొరకకపోవడంతో అధికారుల నిర్లక్ష్యం పట్ల రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని నాయకులను నిలదీశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు.యూరియా అందించక రైతులను ముప్పు తిప్పల పెడుతు న్నారని అధికారులను ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నాకు దిగారు. ఒకానొక పరిస్థితుల ఉద్రిక్తంగా ఏర్పడడంతో పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.యూరియా అందించడంలో అధికారులు చేతులెత్తేయడంతో పోలీసులే యూరియా టోకెన్ లను పంపిణీ చేయడం విశేషం అయినా రైతులందరికీ యూరియా రాకపోవడంతో రైతులు ఆందోళన దిగారు. అధికారులు జోక్యం చేసుకొని రేపు కచ్చితంగా అందరికీ యూరియా వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని ఆర్డిఓ హామీ ఇచ్చారు. రైతుల వెళ్లిపోయారు



కానీ రేపు యూరియా రాకపోతే జాతీయ రహదారిపై ధర్నా దిగుతామని రైతులు హెచ్చరించారు. రైతుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చలగాటమారుతుందని రైతులు ప్రశ్నించారు. రైతులకు సరిపడా యూరియాని అందించాలని అందుకు తగ్గట్టు అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధికారులను రైతులు కోరారు.

# మ్యాన్ హెూల్స్‌తో పొంచి ఉన్న ప్రమాదం.

**పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు..**




సికింద్రాబాద్ ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 1వ వార్డులో విద్యాగణపతి ఆలయం,ప్రభుత్వ పాఠశాల ముందు మురుగునీటి నాలా మ్యాన్ హెూల్ ప్రమాదకరంగా మారింది.బోయినపల్లిలో పెద్ద ఎత్తున గణపతి నవరాత్రులు నిరవహిస్తున్నారు.నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి గణపతి దేవుడిని దర్శనం చేసుకుంటారు.ఈ మండపం ముందు తెరిచి ఉన్న మ్యాన్‌హెూల్స్ పాదచారులకు,వాహనాలకు గణపతి దర్శనానికి వచ్చివెళ్లే భక్తులకు తీవ్ర ప్రమాదకరంగా మారింది.ఇక్కడ బస్ స్టాప్,ప్రభుత్వ పాఠశాల, విద్యాగణపతి దేవాలయం ఉన్నాయి.నిత్యం జనసంచారం ఉండే ఈ రోడ్ లో వాహన దారులు,పాదచారులు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు.మ్యాన్‌హెూల్స్ పైకప్పులు లేకపోవడంతో తరుచు ప్రమాదాల బారిన పడుతున్నారు.ముఖ్యంగా రాత్రివేళలో అటుగా వచ్చేవారికి మ్యాన్‌హెూల్స్ పైకప్పులు కనిపించక పోవడంతో వాటిలో పడి గాయాల పాలవుతు న్నారు.గమనించిన మండప నిర్వాహకులు అక్కడ ఓ చెక్క ముక్క అడ్డుగా పెట్టి కర్ర పెట్టారు.అసలే వర్షాకాలం మ్యాన్ హెూల్స్ పై పైకప్పులు లేకపోవడంతో ఎలాంటి దుర్ఘటనలు జరుగుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నా సంబందిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంపై స్థానిక వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత జిహెచ్ఎంసి అధికారులు స్పందించి మ్యాన్‌హెూల్స్ పైకప్పులు లేని

వాటిని గుర్తించి వాటికి పైకప్పులు అమర్చి ప్రజల ప్రాణాలు కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# నేడు అబ్రిల్ పేపర్ టెక్ లిమిటెడ్ ఐపివో ప్రారంభం



హైదరాబాద్, ఆగస్ట్ 28 (ప్రజా జ్యోతి) : ఇన్నోవేటివ్ ప్రింట్ సొల్యూషన్ ప్రొవైడర్ అబ్రిల్ పేపర్ టెక్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.13.42 కోట్ల వరకు సేకరించాలని యోచిస్తోందని అబ్రిల్ పేపర్ టెక్ లిమిటెడ్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రిన్స్ లాథియా గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఐపివో ఆగస్టు 29న ప్రారంభం అవుతుందని చెప్పారు. ఆయన మాట్లాడుతూ ఈ ఐపీవో తమ వృద్ధి ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని పేర్కొన్నారు. సబ్లిమేషన్, హీట్ ట్రాన్స్‌ఫర్ పేపర్ పరిశ్రమలో తాము బలమైన పునాదిని నిర్మించామన్నారు. తాజా నిధులు సామర్థ్యాన్ని విస్తరించడానికి, సాంకేతికతను అప్‌గ్రేడ్ చేయడానికి, తమ మార్కెట్ ఉనికిని బలోపేతం చేయడానికి తమకు వీలు కల్పిస్తాయన్నారు. అధిక, నాణ్యత ప్రింటింగ్ సొల్యూషన్స్‌లో అబ్రిల్‌ను విశ్వసనీయ పేరుగా నిలబెట్టడం, తమ వాటాదారులకు స్థిరమైన విలువను అందించడంపై దృష్టి సరించామని అన్నారు.

# గణపతి మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి.



సికింద్రాబాద్ ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) నార్త్ జోన్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్,విద్యుత్,ఫైర్ ఇతర శాఖల అధికారులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని నార్త్ జోన్ డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ సూచించారు.బోయినపల్లిలోని రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి మండపాన్ని డిసిపి, బోయినపల్లి సిఐ తిరుపతి రాజు,ఎస్ఐ శివశంకర్ లు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతు గణేష్ మండపాలలో సిసి టీవి కెమెరాలు,అగ్ని ప్రమాద నిరోధక నివారణ యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.మండపాల వద్ద నిత్యం ఇద్దరు వాలంటీర్లు అందుబాటులో ఉండాలని,అదేవిధంగా విద్యుత్ వినియోగంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.రాత్రి 10గంటల తర్వాత మైక్ ల వినియోగం ఉండకూడదని స్థానిక పోలీస్ సిబ్బంది సూచనల మేరకు నిబంధనలు పాటించాలని సూచించారు.

# అధిక చెక్కర వినియోగం దంతాలకు ముప్పు

**పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా**




**హైదరాబాద్, ఆగస్ట్ 28 (ప్రజా జ్యోతి) :** అధిక చెక్కర వినియోగంతో దంతాలకు నష్టం వాటిల్లుతుందని పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధిక చెక్కర వినియోగం మన నోటి ఆరోగ్యంపై హానికరమైన ప్రభావాలను చూపుతుందని తెలిపారు. ఆహారం గురించి సమాచారంతో కూడిన ఎంపికలు చేసుకోవడానికి చక్కెర తీసుకోవడం, దంత సమస్యల మధ్య సంబంధాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. దంతాలపై చక్కెర ప్రభావాన్ని తక్కువ అంచనా వేయొద్దన్నారు. దంతక్షయం, ఇతర నోటి ఆరోగ్య సమస్యలకు చక్కెర ఎంతవరకు దోహద పడుతుందో చాలా మందికి తెలియదని అన్నారు. డాబర్ రెడ్ పేస్ట్ వంటి విశ్వసనీయ టూత్‌పేస్ట్ దాని హానికరమైన ప్రభావాల నుండి రక్షిస్తుందని తెలిపారు.

# గణపయ్య ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

**చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్**

**వెంకటరమణ కాంప్లెక్స్ లో వినాయకుడి పూజలో పాల్గొన్న భీమ్ భరత్**



**చేవెళ్ల ఆగస్టు 28(ప్రజా జ్యోతి):** విఘ్నాలను తొలగించి ఆదిదేవుడు గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో వెంకటరమణ కాంప్లెక్స్ మండపంలో కొలువుదీరిన శ్రీ శ్రీ మహా వినాయకునికి దర్శించుకుని భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి ఆశీస్సులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కుంచం కుమార్ సెట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ప్రజలంతా ఐక్యతతో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలను ప్రసాదించాలని విగ్నేశ్వరుని ప్రార్థించానన్నారు. ప్రజలందరికీ వినాయక నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, కుంచం కుమార్, కుంచం శ్రావణ్ కుమార్, విజయ్, ఇబ్రహీం పల్లి రవీందర్ గౌడ్, మంగలి కుమార్ చేగురి మాధవరెడ్డి బండారి గోపాల్ రెడ్డి సాలె శ్రీకాంత్ అల్లాడ హరీశ్వర్ రెడ్డి, బిర్ల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విహెచ్పిఎస్ ఏర్పడ్డాకే వికలాంగులకు గుర్తింపు, గౌరవం

**విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**

**మాల్ లో విహెచ్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**పోరాటాలు కొనసాగిస్తున్న ఏకైక సంఘం విహెచ్పిఎస్**

**పింఛన్ల పెంపుకై ప్రభుత్వంతో యుద్ధానికి సన్నద్ధం కావాలి**

**సెప్టెంబర్ 9 మహా గర్జనలో తాడోపేడో తేల్చుకుంటాం**



**యాచారం, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** విహెచ్పిఎస్ ఏర్పడ్డాకే వికలాంగులకు గుర్తింపు, గౌరవం వచ్చిందని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య అన్నారు. విహెచ్పిఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మాల్ లో గురువారం ఆ జెండాను జంగయ్య ఆవిష్కరించారు. అనంతరం జంగయ్య మాట్లాడారు. విహెచ్పిఎస్ నిరంతరం వికలాంగుల సమస్యలపై పోరాటాలు చేస్తుందన్నారు. 2007లో విహెచ్పిఎస్ ఆవిర్భావం జరిగిన నాటి నుంచి నేటి వరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వికలాంగుల సమస్యలపై ప్రభుత్వంపై పోరాటం చేసి రూ. 200 ఉన్న పింఛన్లు, రూ. 4,016 వరకు సాధించిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వికలాంగులను చైతన్యం చేసే వికలాంగుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు కొనసాగిస్తున్న ఏకైక సంఘం వీహెచ్పీఎస్ అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చిందని పింఛన్ల పెంపే లక్ష్యంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా నియోజక వర్గాల్లోనూ సభలు నిర్వహిస్తూ పింఛన్ల పెంపుకై చైతన్యం నింపుతున్నారని అన్నారు. పింఛన్ల పెంపుకై వేలాదిమంది పింఛనుదారులతో సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ వికలాంగుల మహా గర్జన జరగనుందని గర్జనలో ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

మహాగర్జన పేరుతో తక్షణమే పింఛన్ల పెంపును ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, రాష్ట్ర కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి, జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోడ అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటి కాలువను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

**చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లినియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్ నారాయణ కాలేజీ నుండి దీప్తి శ్రీనగర్ కాలనీ వరకు రూ 43 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి వరద నీటి కాలువ నిర్మాణం పనులను చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ రెడ్డి తో కలిసి పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... కృషినగర్ నారాయణ కాలేజ్ నుండి దీప్తి శ్రీ నగర్ కాలనీ వరకు,వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కొరకై చేపట్టినటువంటి వరద నీటి కాల్వ నిర్మాణం పనులను సీనియర్ నాయకులు రఘునాథ రెడ్డి తో కలసి పరిశీలించడం జరిగినదని,వరద నీరు కాల్వ నిర్మాణం పనులు త్వరలో పూర్తిచేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు,జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని,మియాపూర్ డివిజన్ చందనగర్ డివిజన్ పరిధిలోని చుట్టుపక్కల కాలనీ వాసులకు ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు లబ్ధి చేకూరునని తెలిపారు. మియాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని,ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తాం అని, మౌళికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.

# ఇటీవల కురుస్తున్న వర్షాలకు అపార్ట్మెంట్ల లో నీటి ప్రవాహాన్ని నిలువరించేందుకు చర్యలు తీసుకోవాలి

**కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 28 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్య నగర్ కాలనీ పద్మావతి ప్లాజా, కేవస్ బేకరి రోడ్ లో భారీ వర్షాలకు అపార్ట్మెంట్ సెల్లార్ మునుగుతున్నదని కాలనీ వారి విజ్ఞప్తి మేరకు అధికారులతో కలసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీ వాసులకు ఏచిన్న సమస్య తలెత్తినా చర్చించి, వెంటనే సమస్యలు పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చొరవతో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఏ చిన్న సమస్య నా దృష్టికి వచ్చినా తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలు గా తీర్చిదిద్దడమే ప్రథమ లక్ష్యమని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, ఎస్ఒర్పీ సత్యనారాయణ, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ నరేంద్ర, హైడ్రా సూపర్వైజర్ పృథ్వీ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ముసాయిదా

# ఓటర్ జాబితా విడుదల

**చేవెళ్ల మండలంలో మొత్తం 218 వార్డులు**

**పోలింగ్ కేంద్రాలు 218**

**మొత్తం ఓటర్లు 35437**



**చేవెళ్ల ఆగస్టు 28(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల ప్రజా పరిషత్ అధికారులు గ్రామ పంచాయతీ ముసాయిదా ఓటర్ల జాబితాను గురువారం విడుదల చేశారు. చేవెళ్ల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎంపీవో ప్రకటనను విడుదల చేశారు. ఆగస్టు 28 2025 గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితాతో పాటు వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ఆయా గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించారు. చేవెళ్ల మండలంలో మొత్తం 218 వార్డులు ఉన్నాయని, మొత్తం 218 పోలింగ్ కేంద్రాలు, మొత్తం ఓటర్ల సంఖ్య 35437 మంది ఉన్నారని తెలిపారు. 29 ఆగస్టు 2025 న జిల్లా స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారులు సమావేశం నిర్వహిస్తారు. అలాగే 30 ఆగస్టు 2025 సంబంధిత ఎంపీడీవోల ఆధ్వర్యంలో మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నామని వెల్లడించారు. ఓటర్ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 28 నుండి 30 వ తేదీ వరకు అభ్యంత రాలు స్వీకరిస్తామని అభ్యంతరాలు ఉంటే జిల్లా పరిషత్ అధికారి ఆగస్టు 31 న తొలగిస్తారని పేర్కొన్నారు.

సెప్టెంబర్ 2 న గ్రామ పంచాయతీల వార్డుల వారిగా ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తారని తెలిపారు.

## అర్హులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన బండి రమేష్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 28 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ రాజు కాలనీ కి చెందిన రాసమల్ల అనసూయ (69) భార్య రాసమల్ల కొమ్మలు, అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స చేరారు. వారికి (స్టంట్, ఐ వి ఎల్ బెలూన్) సర్జరీ చేయాలని సూచించడం తో వారి కుమారుడు రాజేందర్ కూకట్ పల్లి లోని గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కార్యాలయంలో సంప్రదించగా బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహానిది కి దరఖాస్తు చేయించారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో వారికి ఎల్ ఓసి ద్వారా రూ. 4లక్షల రూపాయలు మంజూరు అయినాయి. ఆ మంజూరి పత్రాన్ని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా వారి కుమారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వర రావు మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, కొప్పిశెట్టి దినేష్, సాధు ప్రతాప్ రెడ్డి, గంధం రాజు, ఆకారం అనిల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి కుమారుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 28 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన భారీ గణనాథుడు సింహాసనం పై కూర్చున్న మహాగణపతి కి పూజలు భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు, మహిళలు, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు అందరూ కలిసిమెలిసి మొదటి రోజు మహాగణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అధ్యక్షులు పురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు చెంగల్ రెడ్డి, జి ప్రసాద్ శ్రీనివాసరావు, శ్రీధర్ రావు, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, జలంధర్ రెడ్డి, యూత్ కమిటీ సభ్యులు, సాయి భార్గవ్, అశ్విత్, రిత్విక్, కిషోర్, రోహిత్, నందు, కళ్యాణ్, క్రాంతి, అనిల్, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భారీ గణనాథునికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతిరోజు సాయంత్రం ఏడున్నర గంటల నుండి పూజలు ప్రారంభం అవుతాయి కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా వెల్ఫేర్ కమిటీ యూత్ కమిటీ సభ్యులు కోరారు.

## వినాయక మండపాలలో పూజలు నిర్వహించిన బిజెపి నాయకుడు



**సికింద్రాబాద్ ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)**వినాయక చవితి సందర్భంగా ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ లో గల సమతా నగర్,ఆనంద్ నగర్ కాలనీ,స్వర్ణధామనగర్, గౌరీనగర్, అంజయ్య నగర్,హస్మత్ పేట్ వినాయక మండపాలను 119డివిజన్ బిజెపి నాయకులు ఏనుగు తిరుపతి సందర్శించి పూజలు నిర్వహించి గణనాథుని ఆశీర్వాదం తీసుకున్నారు. నిర్వాహకులు నిత్యం మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు, అదేవిధంగా అగ్నిప్రమాదం నిరోధక పరికరాలు ఉంచుకో వాలని,ముఖ్యంగా మండపాల వద్ద నిత్యం ఇద్దరు వాలంటీర్లు అందుబాటులో ఉండాలని,విద్యుత్తు వినియోగంలో పూర్తి బాధ్యతగా నిబంధనలు పాటించాలని,అధికారుల సూచనలు మేరకు మైకు వినియోగించాలని కోరారు. ఆయన వెంట నాయకులు రమేష్,హర్జిత్ సింగ్,సోను పటేల్,తిరుపతి, మహేష్,మనోజ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్రా రెడ్డి మృతి పట్ల వారి కుటుంబ సభ్యుల పరామర్శించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఆగస్ట్ 28 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్రా రెడ్డి ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ నేపథ్యంలో గురువారం నాగర్ కర్నూల్ జిల్లాలోని తిరుమలాపూర్ గ్రామంలో వారి స్వగృహంలో జైపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను కలసి తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, టీపీసీసీ సెక్రటరీ గజ్జి భాస్కర్ తదితరులు పరామర్శించారు. అనంతరం రామచంద్ర రెడ్డి వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని, శాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు.

# మట్టి గణపతులనే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్




మహేశ్వరం, ఆగస్టు 28,(ప్రజా జ్యోతి)

మహేశ్వరంలో ఎకో క్లబ్ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ అధ్యక్షతన పర్యావరణ మేలుకై మట్టి గణపతులనే వాడాలి అనే నినాదంతో మట్టి గణపతి ప్రతిమల తయారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ మాట్లాడుతూ పర్యావరణ మేలు కొరకు ప్రతి ఒక్కరు వినాయకచవితికి మట్టి గణపతిని ప్రతిష్టించికొనాలని పిలుపునిచ్చారు.అలాగే మట్టి వినాయకులను పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని అందరికి వినాయక చవితి హార్థిక శుభాకాంక్షలను ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ తెలియచేశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఎంతో ప్రతిభతో తయారుచేసిన మట్టి గణపతి ప్రతిమలను చూసి అభినందించారు అందులో అత్యత్తమ ప్రతిమలకు ప్రధమ, ద్వితీయ, కన్సోలేషన్ బహుమతులను నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందన,ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారుఖీ,ఏసిఓ శ్రీమతి శ్రీదేవి, ఎకోక్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీహరిరెడ్డి, , జాతీయసేవాపథకం కోఆర్డినేటర్ డాక్టర్ జహెదా బేగం, డాక్టర్ ఉపేంద్ర, నరేందర్ రెడ్డి, డాక్టర్ ఫర్ హత్ నాజ్నీన్, డాక్టర్ గోపాల్, చిన్నోజి, కుమార్, యం సునీత, రవళిక మరియు అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్తులు పాల్గొన్నారు.

# నోటీసు బోర్డుల్లో పోలింగ్ స్టేషన్ల, ఓటరు జాబితాలు

### ఈ నెల 30 వరకు అభ్యంతరాల స్వీకరణ

### తుది జాబితాల ప్రదర్శన సెప్టెంబర్ 2న



యాచారం, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో త్వరలో జరగనున్న ఎన్నికల నిర్వహణకు గాను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో, అన్ని గ్రామ పంచాయతీల నోటీసు బోర్డుల్లో పోలింగ్ స్టేషన్ల, ఓటర్ లిస్టుల జాబితాలను ప్రదర్శనకు ఉంచినట్లు ఎంపీడీవో రాధారాణి తెలిపారు. ప్రదర్శనకు ఉంచిన జాబితాలలో వార్డుల వారిగా మార్పులు, అభ్యంతరాలు ఉన్నయెడల దరఖాస్తులు సమర్పించాలన్నారు. దరఖాస్తుల్ని గ్రామపంచాయతీ కార్యదర్శులకు గాని మండల కార్యాలయంలో గాని ఈ నెల 30 లోపు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంద న్నారు. స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా జాబితాలను సవరి ంచి సెప్టెంబర్ 2న తుది జాబితాలను ప్రదర్శనకు ఉంచను న్నట్లు చెప్పారు. నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పిం చాలని గడువు దాటాక ఎలాంటి మార్పులకు అవకాశం ఉండదన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, సూపరింటెంట్ శైలజ, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# టాటా సోల్‌ఫుల్ కొత్తగా మెరుగుపరచబడిన

# రాగి బైట్స్ నో మైదా చాకోను విడుదల

శేరిలింగంపల్లి,28 ఆగష్టు 28 (ప్రజాజ్యోతి):

టాటా కన్స్యూమర్ ప్రోడక్ట్స్ వారి బ్రాండ్ అయిన టాటా సోల్‌ఫుల్,బెటర్-ఫర్ యూ ప్యాకేజ్డ్ ఫుడ్స్ రంగంలో ముందడుగు వేసిన ప్రస్థానంలో ,పిల్లల స్నాకింగ్ విభాగంలో తన తాజా ఆవిష్కరణ అయిన సరికొత్త ఇంకా మెరుగైన రాగి బైట్స్ నో మైదా చాకోను పరిచయం చేసింది. ఇప్పుడిది మరింత చాక్లెట్ కలిగి, క్రంచీగా,పామాయిల్ వాడకుండా తయారు చేయబడిన ఈ మిల్లెట్లతో కూడిన పుష్టికరమైన స్నాక్ చక్కని రుచిని ఇంకా పోషకాలు అందించే పరిపూర్ణ మేళవింపులా ఉంటుంది, ఇవన్నీ మైదా జంక్ లేని బ్రాండ్ హామీతో అందుబాటులోకి వచ్చాయి. ఇది రుచికి ప్రాధాన్యత ఇచ్చి,పోషకాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి అనే బ్రాండ్ సంకల్పాన్ని మరింత బలపరుస్తుంది. పిల్లల కోసం శుభ్రంగా, రుచికరంగా, మరియు ఆసక్తికరంగా ఉండే స్నాక్స్‌ను తీసుకురావడంలో టాటా సోల్‌ఫుల్ పయనంలో ఇదొక పెద్ద ముందడుగు. 25% క్రంచీ మిల్లెట్లతో, గిల్ట్-ఫ్రీ ఆరోగ్యకరమైన చిరుతిండిని పిల్లలందరూ ఇష్టపడేలా ఇంకా తల్లిదండ్రులు విశ్వసించేలా, అల్పాహారం మరియు







చిరుతిండి మధ్య తేడాను సరదా సరదాగా చెరిపేస్తోంది.

స్నాక్ సమయాన్ని సరదాగా ఉండే సాహసయాత్రగా మార్చడానికి, ప్రతి ప్యాక్ ఇప్పుడు క్యూ ఆర్ కోడ్‌తో వస్తుంది,ఇది టాటా సోల్‌ఫుల్ ప్రతినిధి అయిన క్రంచా మంచాతో రూపొందించిన రాగి ర్యాలీ అనే థ్రిల్లింగ్ కలిగించే సరికొత్త డిజిటల్ గేమ్‌ను తెస్తోంది.పిల్లలు అతనితో కలిసి ఉత్సాహం,నవ్వులు, మైలురాళ్లతో నిండిన ఉత్తేజకరమైన ఆటలలో పాల్గొనవచ్చు.స్కాన్ చేయండి %ఽ% గెలుచుకోండి కన్స్యూమర్ ప్రోమోలో భాగంగా,పిల్లలు సింగపూర్‌కు గ్రాండ్ ట్రిప్ గెలిచే అవకాశాన్ని పొందవచ్చు,ఇది కుటుంబ సభ్యులకు-స్నేహపూర్వక ఆకర్షణలు, థ్రిల్ రైడ్‌లు మరపురాని జ్ఞాపకాలతో నిండిన కలల గమ్యస్థానం.వారపు విజేతలు గ్రాండ్ ప్రైజ్‌తో పాటు, గేమింగ్ కన్సోల్‌లు,సైకిళ్లను కూడా ఇంటికి తీసుకెళ్లవచ్చు,రాగి బైట్స్‌లో ప్రతి బైట్ పెద్ద విజయాన్ని సాధించడానికి మరియు క్రంచా మంచాతో బంధాన్ని ఏర్పరచుకోవడానికి అవకాశం కల్పిస్తుంది.ఈ తరహాలో తొలిసారిగా, టాటా సోల్‌ఫుల్ క్రంచా మంచాను షోలో భాగంగా కార్టూన్ ద్వారా పిల్లలు చూసే స్క్రీన్‌లోకి తీసుకువస్తోంది.ఈ ప్రియమైన స్నాక్ మిత్రుడు నికలోడియన్ యొక్క హిట్ షో చికూ ఔర్ బంటీ ఎపిసోడ్లలో ప్రత్యేక యానిమేటెడ్ విభాగాలలో కనిపిస్తాడు,పిల్లలు సహజంగా ఇష్టపడే ఫార్మాట్‌లో నవ్వులు పంచుతూ,పాఠాలు మరియు పోషకమైన స్నాక్స్ అనే బ్రాండ్ ప్రధాన సందేశాన్ని అందిస్తాడు.

# యెన్కెపల్లి గణేశుని మండపం వద్ద ఘనంగా పూజలు

### విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### కావలి పద్మయ్య పార్వతమ్మ తనయుడు మాజీ వార్డ్ సభ్యులు సుభాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో





మొయినాబాద్ :ఆగస్టు 28 (ప్రజా జ్యోతి )

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి వార్డులో వినాయక చవితి సందర్భంగా బుధవారం సాయంత్రం సుభాష్ ముదిరాజ్ ,ఆధ్వర్యంలో గణనాధునికి ఘనంగా భక్తిశ్రద్ధలతో పూజించారు, ఈ సందర్భంగా సుభాష్ ముదిరాజ్ మాట్లాడుతూ... తొలి పూజను అందుకునే వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని యెన్కెపల్లి మాజీ వార్డు సభ్యులు కావలి సుభాష్ ముదిరాజ్ అన్నారు, గత ఏడాది హెూరా హెూరీగా గణపతి వేలంపాటలో వినాయకుని లడ్డును 7 లక్షల 71, వేలకి దక్కించుకున్న, మొయినాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో కన్నా మా గ్రామంలో ఒకేసారి అన్ని వినాయకులు నిమజ్జనం చేయడం, అది గొప్ప విషయమని తెలిపారు,యెన్కెపల్లి గణపతి లడ్డు ధరలో ఆల్ టైం రికార్డ్ ధరలో పలుకుతుందని, కావలి సుభాష్ ముదిరాజ్ తెలిపారు, స్థానిక వేద పండితుడు వామణ మూర్తి, మంత్రోచ్ఛరణాల మధ్య యెన్కెపల్లి గ్రామస్తుల సమక్షంలో గణపయ్య కి ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో సగం రమేష్, దామోదర్ రెడ్డి, డాక్టర్ అల్లం రాము చందర్ గౌడ్,అల్లం వెంకటేష్ గౌడ్, రాము చందర్ రెడ్డి, అల్లం సత్య నారాయణ గౌడ్, కుమ్మరి రాము, పెండ్యాల శ్రీనివాస్, నడి కుడ విగ్నేష్,యాదగిరి యాదవ్, ముదిగొండ ప్రభాకర్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, తలారి బిక్షపతి, జల్లెల్ల శివ యాదవ్, సునీల్,అరుణ్ ముదిరాజ్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## సీపీఎం పార్టీ పోరాట ఫలితమే

# నేటి ఉచిత విద్యుత్

**సిపిఎం,మండల కార్యదర్శి ఏం, సుదర్శన్,**

ధారూర్ ఆగస్ట్ 28(ప్రజా జ్యోతి)
25సంవత్సరాల క్రితం వామపక్ష పార్టీలు చేసిన పోరాట ఫలితమే నేడు ప్రజలను అనుభ విస్తున్న ఉచిత విద్యుత్ అని జిల్లా కమిటీ సభ్యులు,సిపిఎం,మండల కార్యదర్శి ఏం సుదర్శన్ అన్నారు.విద్యుత్ పోరాటం జరిగి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో నాటి విద్యుత్ పోరాట అమరులకు నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల పెట్టుబడి,శ్రామికుల కష్టార్జితంతో ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించారని అటువంటిది,నాటి ప్రభుత్వ ము ప్రపంచ బ్యాంకు సంస్కరణల్లో భాగంగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి ప్రయ త్నాలు చేసిందని అన్నారు. ప్రపంచ బ్యాంకుతో ఒప్పందం ఫలితంగా నాటి ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం 15% విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ఒప్పందాలు చేసుకున్నదని,ఆ ఒప్పందానికి జరిగిన వ్యతిరేక పోరాటమే ఈ విద్యుత్ ఉద్యమమని అన్నారు.నాడు 9 కమ్యూనిస్టు పార్టీలు చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునివ్వగా,బాషీర్బాగ్ వద్ద ప్రభుత్వం అన్యాయంగ కాల్పులు జరిపిందని ఈ కాల్పుల్లో రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి,బాలస్వామి అమరులయ్యారని తెలిపారు.నాటి అమరుల త్యాగం వల్లే వ్యవసాయ రంగంపై జయతీ గోష్ కమిటీ ఏర్పాటు అయ్యిందని గుర్తు చేశారు.నాటి పోరాటం వల్లనే విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరిం చుకున్నారని గుర్తు చేశారు.నాడు విద్యుత్ రాష్ట్రాల ఆధీనంలో ఉండేదని,కానీ నేడు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ను తన ఆధీనంలోకి తీసుకొని అంబానీ ఆదానీ కంపెనీలకు అప్పగించేందుకు ప్రయత్ని స్తున్నారని విమర్శించారు.అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగానికి మోటార్లకు మీటర్లు బిగించాలని రాష్టాలకు ఆదేశాలు జారీ చేసిందని,తన ఆదేశాలు పాటించని రాష్ట్రాలకు రుణాలు ఇవ్వడం లేదని విమర్శించారు.విద్యుత్ మానవుడి జీవితంలో కీలకమైనటువంటిదని విద్యుత్ ను ప్రైవేటీకరిస్తే పెట్రోల్,డీజిల్, ధరలు పెరిగినట్లుగా విద్యుత్



చార్జీలు సైతం నిరంతరం పెరుగుతాయని, సామాజిక న్యాయానికి పాతరేస్తారని, వ్యవసాయ రంగం కుంటుపడుతుందని దేశ అభివృద్ధి ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.స్వాతంత్రం ప్రారంభంలో ఏ ఒక్క ప్రయివేటు కంపెనీ దేశంలో విద్యుత్ రంగంలో పెట్టుబడులకు ముందుకు రాలేదని కానీ నేడు ప్రజలు సృష్టించిన సంపదను ప్రైవేట్ శక్తులకు అప్పచెబుతున్నారని విమర్శిం చారు.ప్రభుత్వ రంగ సంస్థలు,ఆస్తుల పరిరక్షణ ద్వారా మాత్రమే అన్ని రకాల చార్జీలకు, ధరల పెరుగుదలకు,దోపిడీ,పీడనకు అడ్డుకట్ట వేయగలమని అన్నారు. నాడు వామపక్ష పార్టీలు చేసిన పోరాటాల వల్లనే నేటి ప్రభుత్వాలు ఉచిత విద్యుత్ ను మరియు వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు.నాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో నేడు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో తీసుకొస్తున్న ప్రైవేటికరణ విధానాలకు వ్యతిరేక ంగా,ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై జరిగే ఐక్య పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సుదర్శన్,లాలయ్య, లక్ష్మయ్య,యాదయ్య,కిషన్ శివ,శ్రీనివాస్,రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రో కబడ్డీ లీగ్(పీకేఎల్) 12వ సీజన్ ప్రారంభం

హైదరాబాద్, ఆగస్ట్ 28 (ప్రజా జ్యోతి) : ఆగస్టు 29న వైజాగ్‌లో ప్రారంభం కానున్న ప్రో కబడ్డీ లీగ్(పీకేఎల్) 12వ సీజన్ ప్రారంభం సందర్భంగా 12 జట్ల కెప్టెన్లు, ప్రముఖ డిజిటల్ క్రియేటర్లు కలిసి గురువారం సరదాగా గడిపారు. వీరిని రెండు జట్లుగా విడగొట్టారు. అవే మ్యాట్ మావెరిక్స్, రైడ్ మాస్టర్స్, వీరంతా కలిసి తాడు లాగడం(టగ్ ఆఫ్ వార్) వంటి ఆటలు ఆడి సందడి చేశారు. కబడ్డీ ఆటగాళ్లు ఆటలో చూపించే తీవ్రతకు భిన్నంగా, ఈ కార్యక్రమం వారిలోని సరదా కోణాన్ని అభిమానులకు చూపించింది. ఆటగాళ్లు, క్రియేటర్ల




మధ్య ఉన్న స్నేహం ఈ కార్యక్రమానికి మరింత వినోదాన్ని జోడించింది. ఇది కబడ్డీ అనేది కేవలం ఒక క్రీడ మాత్రమే కాదు, అభిమానులను అలరించే ఒక గొప్ప వేదిక అని నిర్వాహకులు తెలిపారు. ఇది అభిమానులను మైదానంలోనూ, బయట కూడా ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు.

## స్థానిక సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి వినతి

**సిపిఎం సర్వే, వినతి అందజేసిన నాయకులు**

**15 రోజులకోసారి అరకొరగా మిషన్ భగీరథ నీటి సరఫరా**

**తాగునీటి కోసం వ్యవసాయ బోర్లను ఆశ్రయిస్తున్న ప్రజలు**

**కొత్త పైపులైను ఏర్పాటుతో నీళ్లు అందించాలని డిమాండ్**

**లేదంటే ఖాళీ బిందెలతో గ్రామపంచాయతీని ముట్టడిస్తాం**

యాచారం, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి): స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని సమస్యల పరిష్కారంలో పూర్తిగా



విఫలమైందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు చందు నాయక్, సిపిఎం మండల కమిటీ సభ్యులు, మాజీ ఎంపిటిసి తావు నాయక్ అన్నారు. మంతన్ గౌరెల్లిలో సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు గురువారం 2వ వార్డులో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించి పంచాయతీ కార్యదర్శికి ప్రశాంత్ రెడ్డికి వినతి అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. 15 రోజులకు ఒకసారి రెండో వార్డులో మిషన్ భగీరథ నీళ్లు అరకొరగానే వస్తున్నాయని మంచినీటి కోసం వ్యవసాయ బోర్లను ఆశ్రయించాల్సిన గడ్డు పరిస్థితి నెలకొందన్నారు. బోర్ల వద్దకు రానివ్వక పోవడంతో దీంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పైపు లీకేజీలతో సమస్యలు తలెత్తుతున్నాయని తక్షణమే కొత్త పైపులైన్ ఏర్పాటుచేసి మిషన్ భగీరథ నీళ్లు అందివ్వాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీలు కూడుకుపోయి మూర్తి నీళ్లు రోడ్లపైకి వస్తున్నాయని దీంతో దుర్వాసనను భరించలేని పరిస్థితి ఉందన్నారు. పలు స్థలాల్లో అక్కడక్కడ సీసీ రోడ్ల తవ్వకంతో వాహనాల రాకపోకలకు రోడ్లు అవరోధంగా మారాయని అన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తక్షణమే సమస్యలన్నీటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని క్రమంలో ఖాళీ బిందెల ప్రదర్శనతో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

**లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వినాయక చవితి వేడుకలు**

## మొదటిరోజు పూజ నిర్వహించిన ఏర్కలి సహదేవ్ నక్క సురేష్ దంపతులు

మహేశ్వరం, ఆగస్టు 28,(ప్రజా జ్యోతి) శ్రీ క్షేత్రగిరి జెన్నాయి గూడ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వినాయక చవితి పండగ సందర్భంగా



వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయకుని మొదటి రోజు పూజలో దంప తులు ఏర్కలి సహదేవ్ దంపతులు, నక్క సురేష్ దంపతులు వీరిద్దరూ కలిసి వినాయకుని మొదటి రోజు పూజలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పూజలో ఆలయ మాజీ చైర్మన్ గోనెమోని శివశంకర్ ముదిరాజ్, డెవలప్మెంట్ కమిటీ మెంబర్స్ పిట్టల శ్రీశైలం, ఉప్పునూతల యాదయ్య, కందికంటి బాబు, శ్రీశైలం,పూజలో భక్తులు పాల్గొన్నారు.

**92.7 బిగ్ ఎఫ్ఎమ్ ఆధ్వర్యంలో 'బిగ్ గ్రీన్ గణేశా'**

## వేడుకల్లో ప్రముఖ గేయ రచయిత, ఆస్కార్ విజేత చంద్రబోస్...

సనత్ నగర్, ఆగస్టు28 (ప్రజాజ్యోతి) : '92.7 బిగ్ ఎఫ్ఎమ్' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'బిగ్ గ్రీన్ గణేశా' వేడుకలు కోలాహలంగా ప్రారంభమయ్యాయి. ఈ



వేడుకలకు ప్రముఖ ఆస్కార్ విజేత, సినీ గేయ రచయిత చంద్రబోస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్యావరణ పరిరక్షణ సందేశంతో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో చంద్రబోస్ పాల్గొని సందడి చేశారు. 18వసారి నిర్వహిస్తున్న '92.7 బిగ్ ఎఫ్ఎమ్' ప్రధాన కార్యక్రమం 'బిగ్ గ్రీన్ గణేశా' ఈ ఏడాది మరింత ఘనంగా తిరిగి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ వారం రోజుల ఉత్సవాల్లో సందర్శకులు ఉత్సాహంగా పాల్గొంటారు. వినోదాత్మక ఆటలు, పోటీలు, ఇంటరాక్టివ్ సెషన్స్ వంటి వివిధ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తారు. ప్రముఖ సెలబ్రిటీలు, 92.7 బిగ్ ఎఫ్ఎమ్ ఆర్జేలు కూడా ఈ వేడుకల్లో పాల్గొని, భక్తులతో కలిసి పూజలు చేసి, పర్యావరణహిత పండుగల ప్రాముఖ్యతను చాటిచెబుతారన్నారు.ఈ కార్యక్ర మానికి వచ్చిన ముఖ్య అతిథి చంద్రబోస్ ప్రత్యేక పూజలు చేసి, పండుగలను బాధ్యతాయుతంగా జరుపుకోవాల్సిన ప్రాముఖ్యత గురించి తన ఆలోచనలను పంచుకున్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ కోటి రెడ్డి

శామీర్ పేట్, ఆగస్టు 28,(ప్రజాజ్యోతి) మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ పెద్ద చెరువులో జరిగే గణపతి నిమజ్జన ఏర్పాట్లను మేడ్చల్ జోన్ డీసీపీ



కోటి రెడ్డి, పేట్ బషీరాబాద్ ఏసీపీ బాలగంగిరెడ్డి తో కలిసి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. విద్యుత్ దీపాలు, రోడ్లు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా వసతులను కల్పించాలన్నారు. ఏర్పాట్లపై సీఐ శ్రీనాథ్, మున్సిపాలిటీ కమిషనర్ జ్యోతి లను అడిగి తెలుసుకున్నారు.సాధ్యమైనంత వరకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని, అన్ని శాఖలు కలిసికట్టుగా సమన్వయం చేసుకొని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శశివర్ధన్ రెడ్డి, డీఈ సునీత, బాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కో కన్వీనర్ రవీందర్ గౌడ్, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదు

### శామీర్ పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్




**శామీర్ పేట్, ఆగస్టు 28,(ప్రజాజ్యోతి)** యువత భక్తిభావంతో వినాయక ఉత్సవాలు, ఊరేగింపులు నిర్వహించాలనీ గణేష్ నిమజ్జన ఏర్పాట్లకు ఎలాంటి డీజే అనుమతులు లేవని శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్ తెలిపారు. గురువారం డీజే ఓనర్స్, ఆపరేటర్ల తో గణేష్ ఉత్సవాలపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం ఊరేగింపు లో ఏదైనా సమస్య ఉత్పన్నమైతే పోలీసులకు సమాచారం అందిస్తే వెంటనే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. గణేష్ ఉత్సవాలలో, నిమజ్జన ఊరేగింపులో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదని సీఐ స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవ కమిటీలు, మండప నిర్వాహకులు పోలీసు శాఖ సలహాలు, సూచనలు పాటించి ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. ఊరేగింపులో డీజే లు పెట్టుకుంటే ఓనర్స్, ఆపరేటర్స్ పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఉల్లంగించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సౌండ్స్ కోసం సాధారణ మైక్ స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పండుగను ప్రశాంతంగా నిర్వహించేం దుకు పోలీసుల పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.

## యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు

### మండల వ్యవసాయాధికారి రవినాథ్

### అందుబాటులోకి రానున్న యూరియా ఎరువులు



**యాచారం, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** యూరియా కోసం ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులందరికీ యూరియా అందుతుందని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ కార్యాలయంలో మాట్లాడారు. 2, 3 రోజుల వ్యవధిలో యూరియా ఎరువులు అందుబాటులోకి రానున్నా యని చెప్పారు. రైతులకు తగినన్ని కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.. కాంప్లెక్స్ ఎరువుల్లో కూడా యూరియాలో ఉన్న నత్రజని ఉంటుందని కాంప్లెక్స్ ఎరువులు అన్ని పంటలలో వాడవచ్చన్నారు. లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుందనీ పైగా రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందన్నారు. నానో యూరియా వాడకంతో వరి, మొక్కజొన్న, ప్రత్తి, జొన్న , కంది, పండ్ల, కూరగాయల పంటల్లో మంచి దిగుబడి వస్తుందని తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో రైతులంతా లిక్విడ్ నానో యూరియా, నానో డిఏపిలను వాడుకోవాలని సూచించారు.

## మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**చేవెళ్ల ఆగస్టు 28(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కార్యాలయాన్ని రంగారెడ్డి రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మున్సిపాలిటీలో మంచి నీటి సరఫరా, శానిటేషన్, మొక్కలు నాటడంపై అధికారులు చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలతో వార్డులలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి నియోజకవర్గానికి సంబంధించి పలు విషయాలను చర్చించారు. అనంతరం చేవెళ్ల మున్సిపాలిటీలో పలు సమస్యలను అదనపు కలెక్టర్ కు వివరించామని మున్సిపల్ కమిషనర్ వెంకటేశం తెలిపారు.

## గణపతి పూజలో మున్సిపల్ కమిషనర్



**ఘట్ కేసర్, ఆగస్ట్ 28** ఘట్ కేసర్ మండలం పోచారం మున్సిపల్ కార్యాలయం లో వినాయక చవితి ని పునస్కరించుకొని గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు,పోచారం నూతన కమీషనర్ నిత్యానంద్, మేనేజర్

సతీష్ కార్యాలయ సిబ్బంది పూజలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు, వేద పండుతులు వేద మంత్రాలు చదివారు,

## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

### వాలీబాల్ కోచ్ గా ఎంపికైన పిఈటి మల్లేష్

### జాతీయ జట్టుకు ఎంపికైన విద్యార్థిని అలేఖ్య



**యాచారం, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** జాతీయస్థాయి పోటీలకు మండల కేంద్రంలోని యాచారం జడ్పీ హైస్కూల్ కు చెందిన పిఈటి మల్లేష్, విద్యార్థిని అలేఖ్య ఎంపికయ్యారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన వారికి మల్లేష్ వాలీబాల్ క్రీడలో శిక్షణ ఇవ్వడం కోసం ఎంపికయ్యారు. పూణేలో జరగనున్న జాతీయస్థాయి వాలిబాల్ పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులకు మల్లేష్ కోచ్ గా వ్యవహరించనున్నారు. అయితే ఇటీవల ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించి ఇదే పాఠశాలకు చెందిన నేనావత్ అలేఖ్య జాతీయస్థాయి జట్టుకు ఎంపికైన విషయం విధితమే. జాతీయ స్థాయి క్రీడలకు ఒకే పాఠశాలకు చెందిన విద్యార్థినీ అలేఖ్య, కోచ్ గా వ్యాయామ టీచర్ మల్లేష్ ఎంపిక కావడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. మల్లేష్ జాతీయ స్థాయి జట్టుకు కోచ్ గా ఎంపిక కావడంతో పాటు అలేఖ్య జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనందుకు గాను వారిని హెచ్ఎం నరసింహ అభినందించి ప్రశంసించారు. జాతీయస్థాయిలో ఉత్తమ కోచ్ గా, జాతీయస్థాయి పోటీల్లో అలేఖ్య రాణించాలని ఆకాంక్షించారు

## వినాయక మండపాలను దర్శించుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి



**శామీర్ పేట్, ఆగస్టు 28,(ప్రజాజ్యోతి)** తూంకుంట మున్సిపాలిటి దేవరయాంజాల్ లోని గణేష్ మండపాల్లో నెలకొల్పిన గణనాలను టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఆర్టిఎ మెంబర్ బీమిండి జైపాల్ రెడ్డిలు గురువారం దర్శించుకున్నారు. వినాయక చవితి పండగను పురస్కరించుకుని వార్డు కార్యాలయాల్లో యువజన సంఘాలు ప్రతిష్టించిన గణేష్ మండపాలకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన సంఘాల నాయకులు, సభ్యులు నవరాత్రుల పూజలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుని గణనాదుని నిమజ్జనానికి తరలించాలని సూచించారు. ఈ సందర్భంగా టిపిసిసి మహిపాల్ రెడ్డిను పలు సంఘాల నాయకులు, మండప నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్, ఓనయూజ్, సాయి యూత్ ఇన్సెటింగ్స్ యూత్, అమిగోన్ యూత్,, బీర్ట్స్ యూత్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.